క్లుప్తంగా

24 నుంచి శిక్షణ

మానకొండూర్: విద్యార్థుల సామర్థ్యం పెంపు కోసం ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు తొలిమెట్టు కార్యక్రమంపై శిక్షణ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి మధు సూదనాచారి తెలిపారు. ఈనెల 24, 25, 26, 27, 31, వచ్చేనెల 1న ఈ శిక్షణను మండలకేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 110 మంది ఉపాధ్యాయులు పాల్గొననున్నట్లు తెలిపారు.

నియామకం



అబ్బాస్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

గంగాధర: బీఆర్‌ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన అబ్బాస్‌ను ఎమ్మెల్యే రవిశంకర్ నియమించారు. బుధవారం బూర్గుపల్లి గ్రామంలో ఎమ్మెల్యేను అబ్బాస్ కలిశారు. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనవెంట మైనార్టీ నాయకులు అలీసాబ్, హైమద్, రఫీ, రషీద్, సోనూ, షాహిద్, నాయకులు నవీన్‌రావు, సాగి మహిపాల్ రావు, మడ్లపల్లి గంగాధర్, నజీర్, వేముల దామోదర్, నగేశ్, తదితరులున్నారు.

సన్మానం

గంగాధర : మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన బీఎస్పీ నాయకుడు నెల్లి మహేశ్‌ను బుధవారం మండలకేంద్రంలో బీఎస్పీ అధ్యక్షుడు పొత్తూరి సురేశ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మహేశ్ ఈనెల 12 నుంచి 17 వరకు ఆరురోజులు ఆరు మండలాల్లో 70 గ్రామాల్లో పార్టీ తరఫున సైకిల్ యాత్ర విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్, నెల్లి మహేశ్, సామ్యూల్, గజ్జల సతీశ్, శనిగరపు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న సర్పంచ్

గంగాధర: మండలంలోని గట్టు భూత్కూర్ కు చెందిన పాకాల వరమ్మ, మ్యాకల నర్సవ్వ, గంగాధర లక్ష్మీ నర్సు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం జయపాల్ రెడ్డి మిత్ర మండలి తరఫున సర్పంచ్ కంకణాల విజయేందర్ రెడ్డి బాధిత కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.

సీఐటీయూ మండల కమిటీ



ఎన్నికైన మండల కమిటీ

శంకరపట్నం: సీఐటీయూ అనుబంధ గ్రామ పంచాయితీ సిబ్బంది మండల కమిటీని బుధవారం నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు రాచర్ల మల్లేశం తెలిపారు. మండల అధ్యక్షుడిగా ఎల్కపల్లి సారయ్య, ఉపాధ్యక్షుడిగా అంతడ్పుల భూమయ్య, కొయ్యడ సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు శంకర్, కోశాధికారి చల్లూరి ఎల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా బొజ్జ ఐలమ్మ, మ్యాకల లత, కనుకం కిష్టయ్య, బండి రమేశ్, తాళ్లపల్లి సురేశ్, దేవునూరి స్వరూప, రెడ్డి ఓదెలును నియమించినట్లు పేర్కొన్నారు.

విద్యుత్ లైన్‌పై పడిన తాటిచెట్టు



శంకరపట్నం : మండలంలోని తాడికల్‌లో వర్షానికి 11కేవీ విద్యుత్ లైన్‌పై తాటిచెట్టు విరిగి పడింది. మంగళవారం రాత్రి విద్యుత్‌లైన్‌పై వి రిగిపడటంతో అంబాల్‌పూర్, ఇప్పలపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ వైర్లు తెగిపోవడంతో బుధవారం ట్రాన్స్‌కో సిబ్బంది విద్యుత్‌ను పునరుద్ధరించారు.

దరఖాస్తుల ఆహ్వానం

జమ్మికుంట: జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023–24 సంవత్సరానికి గాను అతిథి అధ్యాపక (గెస్ట్ ఫ్యాకల్టీ)పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. నాగేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు, పొలిటికల్ సైన్స్, డెయిరీ సైన్స్ (ఎంఎస్సీ జువాలజీ), క్రాప్ ప్రొడక్షన్ సబ్జెక్ట్ (ఎంఎస్సీ బాటనీ) చేసిన వారు అర్హులని, పీజీలో ఓసీ, బీసీ, అభ్యర్థులు 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఈనెల 22న సాయంత్రం 4 గంటల వరకు అకాడమిక్ కో ఆర్డినేటర్ పీడీ సుజాతకు అందజేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

- మహిళా సంఘాల భవనాలు పూర్తిచేయాలి
- మండల సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి
- పలు సమస్యలు విన్నవించిన ప్రజాప్రతినిధులు



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట: గ్రామాల్లో అభివృద్ధి, సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్‌లో కార్యాలయంలో ఎంపీపీ దొడ్డె మమత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. గ్రామాల్లో రోడ్డుకు అడ్డంగా విద్యుత్ పోల్స్ ఉన్నాయని, ప్రమాదకరంగా విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని అధికారులకు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవం లేదని ముందుగా సర్పంచులు, ఎంపీటీసీలు సభలో నిలదీశారు. జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ ఆర్అండ్‌బీ, విద్యుత్ అధికారులపై సమస్యలు పరిష్కరించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యలు పరిష్కరించడంతో పాటు మహిళా సంఘాల భవనాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సకాలంలో వర్షాలు కురువకపోవడంతో సీఎం కేసీఆర్ ఇరిగేషన్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా వచ్చే నీటిని నియోజకవర్గ పరిధిలోని లక్షా 15వేల ఎకరాలకు సాగునీరు అందించాలని అధికారులకు సూచించామన్నారు. అన్నిశాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు, తాహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో కల్పన, ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత..

మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంట 14వ వార్డుకు చెందిన అమిదాల వేంకటేశ్వర్లు రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా పార్టీలో సభ్యత్వం ఉండటంతో మృతుడి భార్య శారదకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి రూ.2లక్షల ప్రమదబీమా చెక్కును బుధవారం అందజేశారు. ఇక్కడ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, కౌన్సిలర్లు భోగం సుగుణ, దయ్యాల శ్రీనివాస్, నాయకులు భోగం వేంకటేశ్వర్లుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి సాగునీరందించాలి

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- అధికారులతో సమీక్ష



అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర: సకాలంలో వర్షాలు కురువకపోతే పంపింగ్ ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నీటిని రైతులకు సాగు నీరందించాలని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నీటి పారుదల శాఖ అధికారులకు సూచించారు. మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో బుధవారం నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటిని పంపింగ్ ద్వారా గంగాధరకు, కాలువల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించి చెరువులు, కుంటలు నింపాలన్నారు. మోతె కాల్వల నిర్మాణాలకు భూసేకరణ పూర్తిచేయాలని, గుమ్లాపూర్ చెరువులు నింపేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో అధికారులు అశోక్‌కుమార్, సుధాకిరణ్, సంతు ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

వరినాటు వేసిన ఎమ్మెల్యే

మండలంలోని లింగంపల్లిలో ఎమ్మెల్యే రవిశంకర్ మహిళా కూలీలతో కలిసి వరినాట్లు వేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పనితీరు గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్ వస్తుందా, 24 గంటల విద్యుత్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట పలుగ్రామాల నాయకులు, తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే 24 గంటల విద్యుత్

- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

సైదాపూర్: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని రైతు వేదికలో రైతులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఉచిత కరెంట్ కాంగ్రెస్ సాధ్యం కాదన్నారు. 24 గంటల కరెంట్ అవసరం లేదని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని, రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్, సాగునీరందించి ఏడాదిలో మూడు పంటలు పండించేందుకు కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతు సంక్షేమ పథకాలతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ రావుల రవీందర్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు రాజేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనలో సర్కార్ విఫలం



విద్యార్థులతో మాట్లాడుతున్న మచ్చ రమేశ్

రామడుగు: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేశ్ ఆరోపించారు. మండలంలోని గుండి ప్రభుత్వ పాఠశాలను బుధవారం సందర్శించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చేయడం లేదని, ఎంఈవో, డీఈవో పోస్టులు భర్తీచేయక విద్య వ్యవస్థ పూర్తిగా నష్టపోతుందని విమర్శించారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇక్కడ నాయకులు రాజు, విష్ణు, వంశీ పాల్గొన్నారు.

బిల్లు కాజేశారని నిరసన



నిరసన తెలుపుతున్న మాజీ సర్పంచ్

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి నుంచి వెదిర గ్రామ వెంకటగిరి వరకు వెళ్లే రోడ్డుకు తట్టెడు మట్టి పోయకుండానే దాదాపుగా రూ. 4 లక్షల బిల్లు రికార్డు చేసి సర్పంచ్ కోల రమేశ్ అక్రమంగా కాజేశారని మాజీ సర్పంచ్ ఎల్కపల్లి దేవమ్మ ఆరోపించారు. దేశరాజ్‌పల్లి గ్రామంలో నిర్మించిన స్నానాల గదిని అక్రమంగా కూల్చివేసి శిలాఫలకం ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్కపల్లి లచ్చయ్య, గ్రామస్తులతో కలిసి ఆమె నిరసన వ్యక్తంచేశారు. శిలాఫలకం తిరిగి ఏర్పాటు చేసే వరకు ఆందోళన కార్యక్రమాలను చేపడుతానని, గ్రామంలో జరుగుతున్న అక్రమాలపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలిపారు.

వరదనీటితో ప్రయాణికుల ఇక్కట్లు



బస్టాండ్‌లో ప్రాంగణంలో నిలిచిన వర్షపునీరు

శంకరపట్నం : రెండ్రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని కేశవపట్నం బస్టాండ్ ఆవరణలో వర్షపునీరు నిలిచింది. కరీంనగర్– వరంగల్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులు నిత్యం కేశవపట్నం బస్టాండ్‌లోకి వచ్చి వెళ్తాయి. బుధవారం బస్టాండ్ ఆవరణలో వరదనీరు నిల్వడంతో వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

తెరుచుకోని డిస్పెన్సరీ



హుజూరాబాద్‌రూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని దమ్మక్కపేటలోని కేసీ క్యాంపులో సివిల్ డిస్పెన్సరీ ఆస్పత్రి తెరుచుకోకపోవడంతో సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యయా ప్రయాసల కోర్చి ఆస్పత్రికి వచ్చేసరికి తెరుచుకోకపోవడంతో అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు సైతం ఉండటంతో ఆస్పత్రి సేవలు అందడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి



మాట్లాడుతున్న ఎస్సై సామల రాజేశ్

చిగురుమామిడి : వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్సై సామల రాజేశ్ అన్నారు. మండలంలోని ఇందుర్తిలో బుధవారం వాహన డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యంతాగి వాహనాలు నడిపితే జైలుకు పంపిస్తామన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉపసర్పంచ్ తోట సతీశ్, మాజీ జెడ్పీటీసీ అందస్వామి, వార్డుసభ్యులు విష్ణుమాచారి, సిరా జ్, పాషా, సుధగోని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ



మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మారెడ్డి

మానకొండూర్ రూరల్ : మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండలంలోని బీఎల్‌వో, సూపర్‌వైజర్లతో ఓటరు జాబితా నమోదుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. శిక్షణాధికారులుగా హెచ్ఎం శ్రీనివాస్, రవీంద్రచారి పాల్గొని ఓటరు నమోదు పక్రియ, పేర్లు మార్పులు, చేర్పులు, సవరణ, తదితర వాటిపై శిక్షణ ఇచ్చారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సదుపాయాలను అధికారులకు తెలపాలన్నారు. ఫారం 6,7,8 బీఎల్‌వో యాప్‌పై శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మారెడ్డి, డీటీ కిరణ్, ఆర్ఐ సమీన, విజయలక్ష్మి, వివిధగ్రామాల సీఏలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గం

తిమ్మాపూర్: పురగిరి క్షత్రియ పెరిక సంఘం మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం మండలకేంద్రంలో ఎన్నుకున్నారు. ముందుగా సంఘం సమావేశం నిర్వహించి కుల బాంధవుల ఐక్యత, సమస్యలపై చర్చించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాలేటి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా మీస రాజు, ఉపాధ్యక్షులుగా దుండే మోహన్, పాలిటి ఆంజనేయులు, కార్యదర్శిగా చింతం అనిల్, ఆర్థిక కార్యదర్శిగా చింతం లక్ష్మణ్, గౌరవ సలహాదారుగా తమ్మిశెట్టి మల్లన్న, యూత్ అధ్యక్షుడిగా అంకతి వంశీ మీస అజిత్(వంశీ), ప్రధాన కార్యదర్శిగా రాయినేని సాయితేజ కార్యదర్శిగా ఆకుల అవినాశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రానున్న రోజుల్లో అన్నిగ్రామాల్లో కుల సంఘాలు ఏర్పాటు చేస్తామని నూతన అధ్యక్షుడు కుమారస్వామి తెలిపారు.

ఘనంగా మడేలేశ్వర స్వామి బోనాలు



డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా తరలివెళ్తున్న రజకులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ మలేశ్వరస్వామి బోనాల పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పుచప్పుళ్ల మధ్య వారు బోనాలతో ఉరేగింపుగా ఆలయానికి తరలివెళ్లారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వన భోజనాలకు వెళ్లారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేశిని కోటి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు వరగంటి సదానందం, ఉపాధ్యక్షుడు రాసమల్ల రవికుమార్, బూరుగుపల్లి రాము, రావుల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న పద్మయ్య

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండలో ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రిటైర్డ్ ఆర్డీవో బైరం పద్మయ్య బుధవారం రూ.10 వేలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు చాతర్ల కిషన్, నాయకులు గంగయ్య, అంజయ్య, రవి, శ్రీనివాస్, కనుకయ్య, శంకరయ్య, లక్ష్మణ్, రాజ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి’



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

శంకరపట్నం : విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకుడు రాజిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలవనరుల కేంద్రం ఎదుట ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. సీపీఎస్ విధానం రద్దు, రెండో వేతన సవరణ కమిటీని నియమించాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, ఆరోగ్యపథకం అమలు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న 22వేల ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇక్కడ రమేశ్, శ్రీనివాస్, వెంకటస్వామి, రోజా రమణి, మంగ, ఆదిలక్ష్మి, ఉమాదేవి, రాజేశ్వర్‌రెడ్డి, దయాకర్ , రవీందర్, కొండాల్ రెడ్డి, మహబూబ్ ఖాన్, కొంరయ్య, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పరికరాల పంపిణీ

శంకరపట్నం : మండలంలోని తాడికల్ సబ్‌స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న 18 మంది సిబ్బందికి ట్రాన్స్‌కో ఉద్యోగి సయ్యద్ అస్వక్ హుస్సేన్ విద్యుత్ పరికరాలను అందజేశారు. ట్రాన్స్‌కోలో 37 ఏళ్లుగా ఉద్యోగం చేస్తున్నందుకు సిబ్బందికి కటింగ్‌ప్లేయర్, టెస్టర్, ఇతర పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ అస్వక్ హుస్సేన్‌ను ఏఈ సంపత్ రెడ్డి, సహచర ఉద్యోగులు అభినందించారు.

ప్రమాదకరంగా వ్యవసాయ బావి



కురిక్యాలలో ఇళ్ల మధ్య ప్రమాదకరంగా వ్యవసాయబావి

గంగాధర: మండలంలోని కురిక్యాల గ్రామంలో ఇళ్ల మధ్య ప్రధాన రోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయబావి ప్రమాదకరంగా ఉంది. గ్రామంలోని మూడో వార్డులో సీసీ రోడ్డు పక్కనే ఉన్న బావి చుట్టూ నిర్మించిన రక్షణ గోడ ఇటీవల కూలి పోయింది. బావిలోకి మట్టి కూలుతూ సీసీ రోడ్డు వరకు చేరిందని రోడ్డు సైతం కూలిపోయే ప్రమాదం ఉందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు అదుపు తప్పితే బావిలో పడిపోయే ప్రమాదం ఉంది. అధికారులు, పంచాయతీ పాలకవర్గం స్పందించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వైద్యం కోసం తరలింపు



వైద్యం కోసం తరలివెళ్తున్న గ్రామస్తులు

జమ్మికుంట: మండలంలోని వేంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన 40 మంది అనారోగ్యంతో బాధపడుతుండగా బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆదేశాల మేరకు పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు గ్రామానికి చెందిన నాయకులు హైదరాబాద్‌లోని ఆర్‌వీఎం(ఒంటిమామిడి) ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ నాయకులు దొగ్గల భాస్కర్, పుల్లూరి ఈశ్వర్, మచ్చ శ్రీనివాస్, సంపత్, తిరుపతి, మహేందర్, కుమార్, కొమురయ్య, మురళి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.